క్లుప్తంగా

'దశాబ్ది దగా'ను జయప్రదం చేయాలి

భద్రాచలం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం దశాబ్ది కాలంలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన 'దశాబ్ది దగా'ను జయప్రదం చేయాలని డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గురువారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కేసీఆర్ దిష్టిబొమ్మను రావణాసురుడిలా తయారు చేసి, తలలకు ప్రభుత్వ వైఫల్యాలను రాసి భారీ ప్రదర్శన చేయాలని, ఆపై దానిని దగ్ధం చేయాలని సూచించారు.

మణుగూరురూరల్: దశాబ్ది దగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిస కావొద్దు

బూర్గంపాడు: చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని బూర్గంపాడు ఎస్సై సంతోష్ సూచించారు. బుధవారం రాజీవ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్‌పై కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదనపు ఎస్సైలు ఏసుబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ హెచ్‌ఎంలకు అవార్డులు



అవార్డులు అందుకుంటున్న ప్రధానోపాధ్యాయులు

దమ్మపేట: మండల పరిధిలోని గండుగులపల్లి, నాగుపల్లి, పట్వారిగూడెం, మల్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉత్తమ హెచ్‌ఎంలుగా అవార్డులు అందుకున్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కొత్తగూడెంలో మంగళవారం నిర్వహించిన విద్యా దినోత్సవంలో హెచ్‌ఎంలు లక్ష్మి, శ్రీనివాసరావు, జగపతి, రామారావులు ప్రభుత్వ విప్ రేగా కాంతరావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ విద్యా కమిటీ చైర్మన్‌గా జగ్గారం పాఠశాల నుంచి జోగారావు అవార్డు తీసుకున్నారు.

వైద్యశిబిరం విజయవంతం

ములకలపల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గ్లోబల్ టెలీ కమ్యూనిటీ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో ములకలపల్లివాసి, కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు బుధవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పలువురిని పరీక్షించి, 175 మందికిపైగా వ్యక్తుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. బ్లడ్‌టెస్ట్ రిపోర్టులను త్వరలో వాట్సప్ ద్వారా తెలియజేస్తామని సంస్థ ప్రతినిధి లక్ష్మారెడ్డి తెలిపారు. గుర్తించిన వ్యాధుల నివారణకు సంబంధిత డాక్టర్లద్వారా టెలీ కౌన్సిలింగ్ ఇస్తామని ఆయన తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు శనగపాటి మెహరమణి, సర్పంచ్‌లు బీబినేని వీరభద్రం, బైటి రాజేశ్, వాడె నాగరాజు, గ్రామపెద్దలు పువ్వాల మంగపతి, శనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, పుష్పాల చందర్‌రావు, శనగపాటి రవి, లక్ష్మి, పుష్పాల సాయి పాల్గొన్నారు.

దమ్మపేట: మండల పరిధిలోని జమేదార్‌బంజర, గోపాలపురం గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. బుధవారం పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని జమేదార్‌బంజర, గోపాలపురం గ్రామాల్లో మెడికల్ క్యాంపును నిర్వహించారు. డాక్టర్ దివాకర్, సర్పంచ్ పాశం సుగుణ, హెచ్ఈఓ సత్యనారాయణ, సూపర్వైజర్ బషీరుద్దీన్, ఏఎన్ఎం రామలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దోమలమందు పిచికారీ

మణుగూరురూరల్: మండల పరిధిలోని ఎస్టీ కాలనీలో డీఎంఅండ్‌హెచ్ఓ ఆదేశాల మేరకు మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో ప్రతీ ఇంట్లో మొదటి విడత దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, మెదడువాపు రాకుండా తగ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, కౌసల్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

గుండాల: జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు బుధవారం ఆళ్లపల్లి పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో మొదటి విడుత దోమల మందు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రేవంత్ మాట్లాడుతూ.. మలేరియా ప్రభావిత గ్రామాల్లో దోమల మందు పిచికారీ చేస్తున్నామన్నారు. సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ సత్యం, హెల్త్ అసిస్టెంట్లు శ్రీధర్, నరేష్, ఆశాలు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

- ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోంది..
- ఆధ్యాత్మిక దినోత్సవంలో ప్రజాప్రతినిధులు
- పూజలు, యజ్ఞాలతో శోభిల్లిన ఆలయాలు



అన్నపురెడ్డిపల్లి: గోపూజ చేస్తున్న తహసీల్దార్ భద్రకాళి, ఎంపీడీఓ అన్నపూర్ణ



మణుగూరురూరల్: హోమం చేస్తున్న విప్ రేగా కాంతారావు

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శివలింగాపురం శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విప్ రేగా కాంతారావు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే రేగాకు ఆలయ అర్చకులు, నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి, శ్రీభ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయాల్లో ఉదయం నుంచి స్వామివార్లకు అభిషేకాలు, పుష్పార్చన, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, గోత్రనామార్చనలు, గోపూజ, హోమాలు జరిపించారు. బాలాజీ ఆలయంలో సుదర్శన హోమం, సుందరాకాండ పారాయణం, శివాలయంలో రుద్రహోమం తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పూజ కార్యక్రమాల అనంతరం ఆలయాల ప్రాంగణంలో భక్తులకు అన్నదానం జరిపించారు. స్వామి వారి పూజలలో ఎంపీపీ సున్నం లలిత, తహసీల్దార్ భద్రకాళి, ఎంపీడీఓ అన్నపూర్ణ, మేనేజర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

గుండాల: ఆధ్యాత్మిక ఉత్సవంలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుఖసంతోషాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థించారు. రాముల వారికి ప్రత్యేక నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మానాల వెంకటేశ్వర్లు, తిరుకవళ్లూరి వెంకటేశ్వర్లు, గౌరిశెట్టి సత్యనారాయణ, బొబ్బిలి సమ్మయ్య, ఇల్లందుల అప్పారావు, తడివిశెట్టి నాగరాజు, యాసారపు రవి, సురేష్, మండలోజు సత్యం, మానాల ప్రణీత్, వంశి, సాయన్న, పూజారులు శ్రీరంగం శ్రీనివాస్, సనత్ తదితరులు పాల్గొన్నారు.

బడుల ఆధునికీకరణతో సత్ఫలితాలు



అశ్వారావుపేట: ఊట్లపల్లిలో నూతన తరగతి గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

అశ్వారావుపేట: ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణతో సత్ఫలితాలు సాధించవచ్చని స్థానిక ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. బుధవారం అశ్వారావుపేట బీసీ కాలనీ, ఊట్లపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆధునీకరణ యూనిట్లను ఆయన ప్రారంభించారు. బీసీ కాలనీలో రూ.16లక్షలు, ఊట్లపల్లిలో 25.5లక్షలతో చేపట్టిన ఆధునీకరణను ఆయన అభినందించారు. అనంతరం ఊట్లపల్లి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. మండల పరిధిలోని నారంవారిగూడెంలో రూ.9లక్షలతో సీసీ రహదారి, గ్రామ పంచాయతీ భవనం పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంఈఓ పి.కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. మండల పరిధిలోని కల్యాణపురం, మిట్టగూడెం గ్రామ పంచాయతీలోని పాయం మంగయ్యగుంపు మండల పరిషత్ పాఠశాలలను మన ఊరు–మన బడి పథకంలో అభివృద్ధి చేసిన పాఠశాలలను బుధవారం ఎమ్మెల్యే రేగా ప్రారంభించారు. మండల కేంద్రంలో రైతువేదికలో తహసీల్దార్ ఎంఏ.రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 44 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్యా బుజ్జి, పర్శిక రాజమ్మ, బానోత్ శారద, మర్రి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ వీరభద్రం, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గజ్జల లక్ష్మారెడ్డి, ఆర్‌లు రాజేశ్వరరావు, నాగమణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ పాల్గొన్నారు.

పోస్టల్ మేళా

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ వద్ద బుధవారం సబ్ పోస్ట్ మాస్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోస్టల్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో మెయిల్ వర్సెస్ గోపాల్, దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ.. 399 రూపాయలకు ప్రతి ఒక్కరికీ రూ.10 లక్షల బీమా, మహిళలకు ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 7.5 శాతం వడ్డీ చెల్లించే మహిళా సమాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకం గురించి విశదీకరించారు. ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందిస్తున్న తపాలాశాఖ లో ప్రతి ఒక్కరూ పోస్టల్ ఖాతా తెరవాలని, ఇందుకోసం స్థానిక పోస్ట్ ఆఫీసులలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, ఏబీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాతో అండ

మణుగూరురూరల్: ప్రమాదవశాత్తు మరణించిన రైతుల కుటుంబాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమా అండగా నిలుస్తోందని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన రైతులు జూపల్లి యాదమ్మ, తాటి పాపయ్య, ఏనిక అనసూర్య, తెల్లం శ్రీరాములు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5లక్షల చొప్పున మొత్తం రూ.20లక్షల రైతు బీమా చెక్కులు మంజూరు కాగా.. వాటిని విప్ రేగా ఆయా కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, ఏడీఏ తాతారావు, ఏఓ రామశివరావు, సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ సకిని బాబురావు, టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మరమ్మతు పనుల పరిశీలన



పైప్‌లైన్ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ముత్యాలరావు

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో పగిలిన మంచినీటి సరఫరా పైప్‌లైన్ మరమ్మతు పనులను ఎంపీడీఓ ముత్యాలరావు బుధవారం పరిశీలించారు.లక్ష్మీనగరం గ్రామంలోని వాటర్ ట్యాంకుకు వెళ్లే మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోయి నీటి సరఫరా ఆగిపోయింది. దీంతో పంచాయతీ సిబ్బంది మరమ్మతు పనులను చేపట్టారు. ఎంపీడీఓ దగ్గర ఉండి పనులను పర్యవేక్షించి పూర్తయ్యేలా చూశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి అనూష తదితరులు ఉన్నారు.

పాఠశాలకు చేయూత

బూర్గంపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతుల కల్పనకు ఐటీసీ సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా చేయూతనందిస్తుందని క్లబ్ అధ్యక్షుడు టి.సూర్యభాస్కర్‌రావు అన్నారు. బూర్గంపాడులోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో బుధవారం 25 సీలింగ్‌ఫ్యాన్లు, 12 డెస్క్ బెంచ్‌లు, డిజిటల్ క్లాస్‌రూమ్‌కు అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో వసతుల కల్పనకు రోటేరియన్ పీవీ రామారావు, ఐటీసీ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్, ఫీమాకెమ్ సంస్థ కూడా సహకారమందించిందన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా కార్యదర్శి విజయ్‌కుమార్, క్లబ్ ప్రతినిధులు సాయిరామ్, సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, వీవీఎన్ ప్రసాద్, మురళీకృష్ణ, పి.సత్యనారాయణ, ఏసుబు, శ్రీకాంత్‌రెడ్డి, రఘు, హెచ్ఎమ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

'లయన్స్' సేవలు విస్తృతపరచాలి



జగదీష్‌ను సన్మానిస్తున్న గవర్నర్ మోహన్‌రావు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం లయన్స్ క్లబ్ ద్వారా సేవలను మరింత విస్తృతం చేయాలని, ప్రధానంగా ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని క్లబ్ జిల్లా గవర్నర్ మోహన్‌రావు సూచించారు. భద్రాచలంలో మంగళవారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రమోహన్ అధ్యక్షతన నిర్వహించిన నూతన కమిటీ ఎన్నిక సమావేశంలో ఆయన మాట్లాడారు. లయన్స్ అధ్యక్షుడిగా వెంకటరెడ్డి, కార్యదర్శిగా గుండు శరత్, కోశాధికారిగా భరత్ బాబు, ఉపాధ్యక్షుడిగా కంభంపాటి సురేష్ ప్రమాణస్వీకారం చేశారు. సభ్యులు శంకర్‌రావు, సోమరౌతు శ్రీనివాస్, చావా లక్ష్మీనారాయణ, అడుసుమిల్లి జగదీష్, జక్కం ప్రసాద్, కురిచేటి శ్రీనివాస్, తిప్పన సిద్దులు, పరిమి సోమశేఖర్, దేశప్ప, బాలనర్సారెడ్డి, అజీమ్, భూపతిరావు, సూర్యనారాయణ, శ్రీనివాసరాజు, మాధవరెడ్డి, హరిశ్చందర్ నాయక్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పీఓకు వినతి

భద్రాచలం: ఆశ్రమ పాఠశాలలకు గుడ్లు, చికెన్ సప్లై టెండర్ ఖరారులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి గిరిజనులకు న్యాయం చేయాలని ఐటీడీఏ పీఓ గౌతమ్ పోట్రుకు తుడుందెబ్బ నాయకులు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఐటీడీఏలో పీవోను కలిసి వినతిపత్రం అందజేసిన అనంతరం.. తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం బాలకృష్ణ మాట్లాడారు.

గుండాల: ఆళ్లపల్లి మండలంలో నెలకొన్న సమస్యలను బుధవారం ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి భద్రాచలం పీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందించారు. మండల కేంద్రంలో టైలరింగ్, వైర్ బుట్టల తయారి ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బాటన్న నగర్ నుంచి రాయిగూడెం వెళ్లే మార్గం మధ్యలో ఊర వాగుపై కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, నడిమిగూడెం పంచాయతీలోని చీమలగుంపులో కరెంటు సౌకర్యం కల్పించాలని కోరారు. గిరిజన రైతులకు అసైన్మెంట్ సర్వే చేపట్టాలని కోరినట్లు ఎంపీపీ తెలిపారు.

స్టేట్ ర్యాంకర్‌కు సన్మానం

బూర్గంపాడు: ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించిన మోరంపల్లిబంజర గ్రామానికి చెందిన శనగ జ్వలితను బుధవారం జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత సన్మానించారు. ప్రభుత్వ కళాశాలలో చదివి రాష్ట్ర స్థాయి ర్యాంకును సాధించిన జ్వలితను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేడగం లక్ష్మీనారాయణరెడ్డి, కైపు ఖగేందర్‌రెడ్డి, కామిరెడ్డి పద్మ, మారుడి రామలక్ష్మి, బత్తుల రామకొండారెడ్డి, కామిరెడ్డి సంజీవరెడ్డి, గంగుల చంద్రశేఖర్‌రెడ్డి, మూల లక్ష్మీరెడ్డి, బర్ల బాబు, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సేవలు చిరస్మరణీయం



అశ్వారావుపేట: జయశంకర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఉద్యమకారులు, ఉపాధ్యాయులు



దమ్మపేట: జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

మణుగూరురూరల్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. బుధవారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగా.. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ... సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వి.ప్రభాకర్‌రావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, బొలిశెట్టి నవీన్, బుద్దరాజు నవీన్ బాబు, సకిని బాబురావు, రామకోటి, జావిద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు మాట్లాడారు. పార్టీ నాయకులు జానిపాషా, దామెర్ల శ్రీనివాస్, కెల్లా శేఖర్,ఎంపీటీసీ తెల్లం భీమరాజు, పెదనల్లబెల్లి సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, అల్లాడి వెంకట్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాయం వెంకటేశ్, కణితి రాజు, జంగిటి రాము, పిలకా నాగేందర్ రెడ్డి, నాగరాజు, పాడకలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గుండాల: ఆళ్లపల్లి మండలం మర్కోడు ఆశ్రమ హైస్కూల్‌లో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జోగా రాంబాబు మాట్లాడారు. కొమరం రాంబాబు, ఎర్రయ్య, కిషన్, ప్రసాదరావు, వసంతరావు, జోగయ్య, అశోక్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల హెచ్‌ఎం మస్తాన్ వలీ మాట్లాడారు. విద్యా కమిటీ చైర్మన్ పాకనాటి శ్రీను, కందుకూరి నాగార్జున, ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చర్ల: చర్లలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి నక్కిబోయిన శ్రీనివాసరావు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. కార్యక్రమంలో అనీల్, రాజు, పఠాన్ మహబూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జయశంకర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుడు ఎస్‌కె.ముబారక్‌బాబా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు, మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ సంగీత, సలీం పాష పూలమాలలతో ఘనంగా నివాళలర్పించారు. తెలంగాణ సాధనలో ఆయన పోషించిన కీలకపాత్రను విద్యార్థులకు వివరించారు.

ఘనంగా యోగా దినోత్సవం

ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అన్ని చోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని వివిధ పార్టీలు, సంఘాలు, ఆర్టీసీ, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వాస్పత్రులు, పరిశ్రమల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శిక్షకులు అభ్యాసకులతో ఆసనాలు వేయించి, యోగా ప్రాధాన్యతను వివరించారు. అవగాహన కల్పనలో భాగంగా వారు మాట్లాడుతూ.. ప్రతి రోజూ యోగా సాధన చేయడం ద్వారా రోగాలను నయం చేసుకోవచ్చని చెప్పారు. యోగా చేయడం వల్ల వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం కలుగుతాయని అన్నారు. కార్యక్రమాల్లో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంటౌన్: గిరిజన ఆశ్రమ కళాశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



భద్రాచలంఅర్బన్: సీఆర్పీఎఫ్ క్యాంప్‌లో యోగాసనాలు వేస్తున్న జవాన్లు



అశ్వారావుపేటరూరల్: పెదవాగు ప్రాజెక్ట్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు..



మణుగూరురూరల్: యోగా చేస్తున్న ఏరియా అధికారులు, కార్మికులు



భద్రాచలంఅర్బన్: యోగా పోటీల్లో విజేతకు బహుమతి అందజేస్తున్న ఏఎస్పీ పరితోష్ పంకజ్



అన్నపురెడ్డిపల్లి: యోగా చేస్తున్న ఎంపీపీ సున్నం లలిత



అశ్వాపురం: కార్యక్రమంలో మెమెంటోలు అందిస్తున్న భారజల కర్మాగారం జీఎం కేవీ.థాలే



దమ్మపేట: పట్వారిగూడెం ప్రభుత్వాస్పత్రిలో యోగా చేస్తున్న డాక్టర్ దివాకర్, సిబ్బంది



అశ్వారావుపేట: యోగా శిక్షణనిస్తున్న కెమిలాయిడ్స్ పరిశ్రమ మేనేజర్ సుబ్రమణ్యం



చర్ల: ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగాసనాలు వేస్తున్న జవాన్లు